బొడ్రాయి

'బొడ్రాయి' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

అభివృద్ధి, సంక్షేమాల సమ్మిళితం

బతుకు బండి సాఫీగా సాగడానికి భార్యాభర్తలిద్దరి జోడి, సరుకుల బండి ప్రయాణం సజావుగా సాగి గమ్యం చేరడానికి జోడెద్దులు ఎంతో అవసరం. అంటే ఏ ప్రయాణానికైనా సరైనజోడి ఉంటే ఇక ఆ పనికి తిరుగే ఉండదు.అలాగే కోట్లాది మంది జీవితాలతో ముడిపడి ఉన్న రాష్ట్రం సరైన దారిలో నడవడానికి గొప్ప జోడి కావాలి. ఉద్యమం ద్వారా సాకారమైన తెలంగాణకు కూడా అలాంటి జోడి ఉన్నది. అందుకే తొమ్మిదేండ్లలోనే గణనీయమైన అభివృద్ధిని సాధించింది. ఆ జోడి ఎవరోకాదు ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన తనయుడు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్.

ముఖ్యమంత్రి కేసీఆర్ అనుభవానికి ప్రతీకగా, కేటీఆర్ నవ తరానికి దిక్సూచిగా ఉంటూ కలిసి పాలన సాగించడం వల్లనే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అత్యున్నత స్థానంలో ఉన్నది. ఏండ్లుగా కరెంట్ వెతలు తెలిసిన మనకు కండ్ల ముందే ఒక అద్భుతం ఆవిష్కృతమైంది. రోజుల తరబడి కరెంట్ లేని రోజులు, క్రాప్ హాలిడే ల్లాగ ఇండస్ట్రీయల్ హాలిడేలు చూశాం. రోజులో4గంటలు ఉంటేనే మురిసిపోయాం. పల్లెల్లో అయితే పగలంతా ఇవ్వకుండా కేవలం రాత్రుళ్లు అదీ లో ఓల్టేజ్‌తోనే, మరి ఇప్పుడో 24 గంటలు పల్లెల్లో కూడా నాణ్యమైన విద్యుత్తు లభించడం మనం చూస్తున్నాము. కరెంటు కోతలనే మాటనే మరచిపోయాం.తలసరి ఆదాయంలోనైతే దేశంలోనే మనం టాప్, జీడీపీలోగాని, నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో, మిషన్ కాకతీయ ద్వారా పెరిగిన ఆయకట్టులో గాని మనదే ఉన్నత స్థానం. మిషన్ భగీరథతో తీరిన మహిళల మంచి నీటి కష్టాలు, అలాగే పలు అభివృద్ధి సూచికలలో అన్నింటా నెంబర్‌వన్‌గా మారిన మాట సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అనేక నివేదికలు తెలుపుతున్నాయి. అలాగే నీతి ఆయోగ్ రిపోర్ట్‌లలోనూ తెలుస్తున్నది. ఈ విధంగా అభివృద్ధి చెందడంలో జోడెద్దుల ప్రయాణమే ముఖ్య కారణం. కాస్త లోతుగా గనుక మనం చూస్తే, తెలంగాణ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలు విషయమే చూద్దాం. నీళ్ల విషయంలో ఎంత లభ్యత, ఎంత అవసరం, ఎన్ని టీఎంసీలు అందుబాటులో ఉన్నాయో, మన రాష్ట్ర వాటా ఎంతో కొట్టిన పిండి మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు. అందుకే కదా గత 75 ఏండ్లలో జరుగని నీటి ప్రాజెక్ట్‌ల అనుమతులు, మంజూరు, నిర్మాణం రికార్డ్ స్థాయిలో పూర్తి కావడం ప్రభుత్వవిజయాలు.

సమైక్యరాష్ట్రంలో బీళ్లుగా మారిన తెలంగాణ పంట పొలాలు పచ్చగా మారడం. కేసీఆర్ అనుభవం, దూరదృష్టి వల్లనే కదా సాధ్యమైంది. తరువాత వ్యవసాయం విషయానికొద్దాం తాను స్వయంగా వ్యవసాయదారుల కుటుంబంలో పుట్టడం, అలాగే స్వయాన రైతు కావడం వల్లనే అందులోని కష్టనష్టాలు తెలిసిన వాడవటం వల్లనే వ్యవసాయానికి ప్రపంచంలోనే ఏ ప్రభుత్వాలు కనీసం ఆలోచన చేయని విధంగా సాయం చేయడం ఆయనకే సాధ్యమైంది, రైతుబంధు, రైతుబీమా, 24 గంటలు నాణ్యమైన కరెంట్, పొలం వద్దనే పంట కొనుగోళ్లు లాంటి సాయాలు ఈరోజు మనం చూస్తున్నాం. రైతుల బతుకు మారడంతో పాటు రైతు ఆత్మహత్యలు కూడా గణనీయంగా తగ్గాయి. మిషన్ కాకతీయవల్ల భూగర్భ జలాలు పెరిగి, ఆయకట్టు పెరిగింది. కాళేశ్వరం లాంటి ప్రపంచంలోనే కనీవినీ ఎరుగని ఎత్తిపోతల పథకం ద్వారా సేద్యానికి సాగునీరు, తాగునీరు లభించింది. వరిసాగు పెరగటం మనం కండ్లారా చూస్తున్నదే.

అంతేగాక గ్రామీణ జీవన విధానంలో పెరిగిన వ్యక్తి గనుకనే పేదల కష్ట నష్టాలు తెలిసినందున, అనేక సంక్షేమ పథకాల రూపకల్పనకు నాంది పడింది. కల్యాణలక్ష్మి వల్ల పేద పిల్లలకు యుక్తవయస్సు వచ్చాక పెండ్లిళ్లు జరుగడం ఒక విప్లవాత్మక మార్పు. ఎన్నో చట్టాల వల్ల సాధ్యం కాని పని దీని వల్ల జరిగింది. ఆసరా పింఛన్ల వల్ల వృద్ధులకు అర కొరగా కాకుండా నిజమైన సరిపోయే సాయం అంది వారి కుటుంబాల్లో వారికీ గౌరవం పెరిగి, మర్యాద అందుతోంది.

కేసీఆర్ కిట్ వల్ల అనవసర సర్జరీలు తగ్గి సహజ ప్రసవాలు జరుగుతున్నాయి. పల్లెల్లో పెరిగినవాడు గనుక ఊర్లపై శ్రద్ధకు నిదర్శనం పరిశుభ్రత, పల్లె ప్రకృతి వనాలు, చివరికి చావు కూడా గౌరవంగా సాగాలనే ఆయన ఆలోచనలో నుంచి పుట్టినవే వైకుంఠ దామాలు. పచ్చదనంలోనైతే ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 27 శాతంగా ఉన్న అటవీ ఇప్పుడు హరితహారం ద్వారా కోట్లాది మొక్కల పెంపకం విజయవంతమై అటవీ విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇవన్నీ ఒక తరం వారధి అయిన కేసీఆర్ ఉండడం వల్లనే జరిగాయనటంలో ఎలాంటి అనుమానం అవసరం లేదు.

ఇదంతా అభివృద్ధికి ఒక వైపు. ఇక రెండవ వైపు చూద్దాం. హైదరాబాద్ విశ్వనగరంగా మారడంలో కేటీఆర్ కృషి ఎంతో ఉన్నది. అభివృద్ధిలోనైతే అమెరికాను తలపిస్తున్నది మన నగరం. నేడు హైదరాబాద్ ఎన్నో అంతర్జాతీయ సమావేశాలకు వేదికైంది. అమెజాన్, గూగుల్ లాంటి సంస్థలు ఇక్కడ ప్రపంచంలోనే పెద్ద ప్రాంగణాలు ఏర్పాటు చేయడం మనం చూస్తున్నాం.

బీ నర్సింహులుగుప్తా

వీటన్నింటి వల్ల కొత్తగా కొన్ని లక్షల ఉద్యోగాలతోపాటు మన రాష్ట్ర ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఐటీ హబ్, టీఎస్, ఐ పాస్ వల్ల ఎన్నో పరిశ్రమలు ఏర్పడి మన యువత పారిశ్రామిక వేత్తలుగా మారుతున్నది మనం చూస్తున్నాం. ఇండస్ట్రీయల్ పాలసీలో భాగంగా అన్ని రకాల అనుమతులు ఏకకాలంలో లభించి శీఘ్రగతిన పరిశ్రమలు, వ్యాపారాలు ప్రారంభం అవుతున్నాయి. కేటీఆర్‌కు ఐటీ రంగం పైన ఉన్న పట్టు వల్లనే అగ్రశ్రేణి కంపెనీల సీఈవోలను ఒప్పించడం సాధ్యం అవుతుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ సమావేశాల్లో పాల్గొనే ఆహ్వానాలు రావడం సామాన్య విషయం కాదు. రావడంతోనే సరికాదు వాటిని సద్వినియోగం చేసుకుని వారిని కన్విన్స్ చేయడం వల్లనే ఇన్ని కంపెనీలు రావడం, ఉపాధి అవకాశాలు పెరుగడం, తద్వారా రాష్ట్ర ఆదాయం పెరగడం వల్లనే కదా కేసీఆర్ చేపట్టే పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చుకోగలుగుతున్నాం.

ఈ విధంగా తెలంగాణ రాష్ట్రానికి జోడెద్దుల్లాంటి కేసీఆర్, కేటీఆర్‌ల శక్తియుక్తుల వల్ల అభివృద్ధిపథంలో రాష్ట్రం దూసుకుపోతున్నది. ఇప్పుడు ప్రజలు మనసుపెట్టి ఆలోచించాల్సిన సమయం. ప్రతి పక్షాల మోసపూరితమైన మాటలకు గనుక పడిపోయామో మళ్లీ పదేండ్లు వెనక్కుపోతుంది రాష్ట్రం. ఇలాంటి రెండు బలమైన నాయకత్వాలు రాష్ట్రంలో కాంగ్రెస్ కుగాని, బీజేపీకిగాని ఉన్నాయా? అనేది మొదటి ప్రశ్న, ఇక రెండవది కేసీఆర్‌లాంటి విషయ పరిజ్ఞా నం, కేటీఆర్‌లాంటి నేటితరం తెలివితేటలు గల నాయకులు కాగడా పెట్టి వెతికినా ప్రతిపక్షాల్లో కానరారు. ఆ పార్టీల రాష్ట్ర అధ్యక్షుల్లో ఒకరికేమో తెలుగే సరిగా రాదు. ఇంకొకరికి తెలుగు తప్ప ఇంకొక భాష రాదు వీళ్ళు రేపు ఈ విశ్వనగరానికి ఎలా ప్రతినిధులవుతారో ఆలోచించాలి. తిట్లు, సిగపట్లు తప్ప ప్రజెంటేషన్ అంటే తెలియని దద్దమ్మలే మన ముందున్నారు. అలాంటి వారి చేతిలో రాష్ట్రాన్ని పెడితే ఎన్నేండ్లు వెనక్కు వెళతామో ఆలోచించండి. కేసీఆరే మన శ్రీరామరక్ష

మళ్లీ కేసీఆరే ఎందుకొస్తాడంటే?

కరెంటు కోతలు ఒకవైపు.. కరువు రక్కసి మరోవైపు.. రైతన్న బలవన్మరణాలు ఒకవైపు.. ప్రజల హాహాకారాలు మరోవైపు..వీటన్నింటికీ పరిష్కారం స్వరాష్ట్రం, స్వయం పాలనే మార్గమని నమ్మి.. నీళ్ళు, నిధులు, నియామకాల సాధన కోసం కేసీఆర్ శవయాత్రనా? తెలంగాణ జైత్ర యాత్రనా అని ఉద్యమ నాయకుడు పద్నాలుగేండ్లు కొట్లాడితే తెలంగాణ ఇయ్యకతప్పని పరిస్థితి వచ్చింది.అరవై ఏండ్ల పాటు పాలకుల నిర్లక్ష్యానికి గురైన తెలంగాణను తొమ్మిదిన్నరేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో గణనీయ పురోగతిని సాధించింది.

తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనలో నిండు కుండల్లాంటి చెరువులతో కళకళలాడుతున్న పల్లెల వరకు ఎ న్నో మార్పులు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సబ్బండవర్గాలకు బీఆర్ఎస్ సర్కార్ సంక్షేమంలో పెద్ద పీట వేసింది. దళితులకు దళితబంధు, బీసీలకు బీసీ బంధు, ముదిరాజ్‌లు, మత్స్యకారులకోసం చేపల పంపిణీ, గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ, ముస్లీం మైనారిటీలకు ఆర్థిక సాయం, గృహలక్ష్మి, స్కూల్ విద్యార్థులకు సీఎం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, అన్నార్థులకు అన్నపూర్ణ భోజనం, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, కంటివెలుగు, రైతుబంధు, రైతు బీ మా, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్యలక్ష్మి, ఆసరా పింఛన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు అమలు చేస్తున్నది కేసీఆర్ ప్రభుత్వం.

గత ప్రభుత్వాలు పరిష్కారం చూపని పోడు భూములకు పట్టాలతో పాటు రైతుబంధు, రైతు బీమా కూడా ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది. గిరిజన ఆవాసాల్లో త్రీ ఫేజ్ కరెంట్ లేని చోటకు లైన్లు వేయించారు. ప్రతి మారుమూల గోండు, కోయ, ఆదివాసీ గూడెలకు, ప్రతి లంబాడీ తండాకు, వ్యవసాయానికి త్రీఫేజ్ కరెంట్ ఇవ్వాలని ఆదేశించారు. నేడు పంటలు అమ్ముకునే మార్కెట్లలో, సర్కారు ఆఫీసుల్లో దళారీలు, పైరవీకారులు లేరు. పల్లెలు, తండాలు ప్రశాంతంగా ఉన్నాయి. ధరణి తీసుకురావడంతో చాలా సులభంగా భూమికి రైతులు పట్టాలను తీసుకుంటున్నారు. తద్వారా రైతు బంధు, రైతు బీమా అందుతున్నాయి. రైతు బతుకుకు భరోసా ఇవ్వడంతో పాటు అనుకోకుండా కాలం చేస్తే కుటుంబానికి ఆసరాగా బీమా ఇస్తున్నది సర్కారు. రైతుబంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి సైతం ప్రశంసించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్ర కుల పేదలతో పాటు దివ్యాంగుల అభ్యున్నతికి, సంక్షేమానికి అహర్నిశలు ప్రత్యేక కృషి చేస్తున్నది మన బీఆర్ఎస్ ప్రభుత్వం. సంక్షేమంలో స్వర్ణయుగానికి కేరాఫ్ తెలంగాణలా బీఆర్ఎస్ పాలన సాగుతోంది.

రాకాసి కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో ఏమున్నది కరువు తప్ప...సాగునీళ్లు లేక.. తాగు నీళ్లు లేక..కాంగ్రెస్ పాలనలో మనం పడ్డ గోసలు సాలవా? తెలంగాణ ప్రజలారా... కాంగ్రెస్ పార్టీని నమ్మితే మళ్లీ ఆగమైతం.. మోసపోతం.. గోస పడతం. ఉన్న తెలంగాణను ఊడగొట్టి 60 ఏండ్లు ఏడిపించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నది. పదవుల మీద తప్ప, ప్రజల మీద ప్రేమ లేని కాంగ్రెస్ నాయకులు నేడు 6 గ్యారెంటీల పేరుతో వస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గ్యారంటీల డొల్లతనం... ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కర్ణాటకను చీకటిమయం చేసింది. అధికారం కోసం అడ్డగోలు గ్యారెంటీలిచ్చి.. ఇప్పుడు అమలు చేయలేక చేతులెత్తేసింది.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేండ్ల ఏలుబడిలో దాదాపు 80 కోట్ల జనాభా ఉన్న బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఇవ్వలేదు.కానీ బలహీన వర్గాలపై ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నది. బీసీలు ఎన్నికల్లో గెలవలేరని చెప్పే కుట్రతో ఓడిపోయే చోట బీసీలకు సీట్లు కేటాయించారు. దేశవ్యాప్తంగా 60శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా మోసం చేస్తున్నారు. బీసీలపై ప్రేమ ఉంటే ముందు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి మీ నిజాయతీ, బీసీల పట్ల మీకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోండి. పేరుకే బీసీ ప్రధాని కానీ బీజేపీ ముమ్మాటికీ అగ్రవర్ణాల పార్టీ. కేంద్ర మంత్రి అమిత్ షా బీసీని సీఎం చేస్తామని ప్రకటించడం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే. బీజేపీ నేతలు తలకిందులుగా తపస్సు చేసినా బీసీలు ఎన్నటికీ బీజేపీని నమ్మరు.

అభివృద్ధే మా కులం.. సంక్షేమమే మా మతం.. జనహితమే మా అభిమతం.. అంటూ మన తెలంగాణను విజయతీరం వైపు నడిపిస్తున్న నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్. వలసల తెలంగాణని, వరి పంటల తెలంగాణ చేసింది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం. కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమంలో, అభివృద్ధిలో యావత్తు దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచింది. రైతుబంధు నిచ్చి, రైతుబీమా తెచ్చి, చెరువులు బాగుచేసి, ప్రాజెక్టులు కట్టి, నెర్రెలు బారిన నేలను స స్యశ్యామలం చేసింది కేసీఆర్.పుట్టిన పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు అందరిని ఆదరించే స్కీములు తెచ్చింది కేసీఆర్. కేసీఆర్ పాలనలోనే అరవై ఏండ్లగా యాలు, మరువలేని వేదనలు అన్ని మాయమవుతున్నాయి. మంచి చేసిం డు.అందుకే మళ్లా కేసీఆరే వస్తాడు.

అంజి గోపి
89788 37933



పాలమూరుకు పునరుజ్జీవం

గత కాంగ్రెస్ పాలనలో పాలమూరు భూముల్లోఎటూ చూసిన రేగుకంప, తంగేడు చెట్లు, రాళ్లు రప్పలతో నిండి దర్శనమిచ్చేవి. నాడు మారుమూల ప్రాంతాలకు బస్సుసౌకర్యం ఉండేది కాదు. పక్క ఊరు వెళ్లాలన్నా నడుచుకుంటూ వెళ్లాల్సిందే. ఆ సమయంలో దాహం వేస్తే తాగడానికి నీళ్లుండేవి కావు. దారి పొడవునా బోరు బావులున్నా చుక్క నీరుండేది కాదు. కంటి చూపు మేర బీడు వారిన భూములు తప్ప మరేమీ కనిపించేది కాదు. కానీ తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యాక పాలమూరు పునర్జీవం పోసుకున్నది.

పాలమూరు అంటే దుబాయి, హైదరాబాద్ వలస వెళ్లి పని చేసుకునే శ్రామికులు అని పేరు. భూములున్న వారు వ్యవసాయంపై ప్రేమతో వరుణ దేవుని నమ్ముకొని పంట వేసి ఆకాశం వైపు దిగాలుగా చూడటం తప్ప మరేమీ చేయలేని పరిస్థితి. కాంగ్రెస్ పాలనలో పాలమూరులో ఎవ్వరిని కదిలించిన కన్నీటి గాథలే వినబడుతుండె. చిన్న పిల్లల నుంచి వృద్ధుల దాకా ఎండిన మొక్కలకు నీళ్లు పోస్తూ పంటను బతికించుకునే ప్రయత్నం చేసిన రోజులను పాలమూరు ప్రజలు మరువలె. ఉన్న ఊరిలో పూట గడువని కుటుంబాలు అవ్వాతాత దగ్గర పాలు తాగే పిల్లలను వదిలి బతుకుదెరువుకై ముంబై బస్సెక్కి వెళ్లిన రోజులు. ఆ పిల్ల, పిల్లవాడు తల్లిపై బెంగ పెట్టుకున్నాడని ముంబై వెళ్తున్న వారితో కబురు పంపితే ఆ తల్లి ఎన్నో బాధలు పడి వచ్చి పిల్లలను గుండెకు హత్తుకొన్న రోజులు మరువలె. పాలమూరులో ఎవ్వరింటికైనా వెళ్లి తాగేందుకు నీళ్లడిగితే ఉప్పు నీళ్లు ఇస్తారో మంచి నీళ్లు ఇస్తారో అని ఆలోచించే పరిస్థితి. అలాంటి పరిస్థితి నుంచి నేడు ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా మంచి నీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.

కాంగ్రెస్ పాలనలో గిరిజన, మారుమూల గ్రామాలకు తాగు నీరు, కరెంట్, రవాణా సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడింది పాలమూరు. అలాంటి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎన్నికల ప్రచారానికి వస్తున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీస్తున్నారు. పాలమూరు రైతులు ఒకప్పుడు ఒక పూట భోజనానికి ఎదురు చూసిన పరిస్థితి నుంచి నేడు బీఆర్ఎస్ పాలనలో దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదుగుతామని ఏనాడూ అనుకోలేదు. ఎన్నికల సమయంలో వివిధ పార్టీల నాయకులు తమ పార్టీ అధికారంలోకి వస్తే పాలమూరు రూపు రేఖలు మారుస్తామని హామీలు ఇవ్వటం తప్ప పాలమూరు అభివృద్ధి కోసం ఏ రోజూ తపించలేదు. కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు, కరెంట్ కోతలు కరెంట్‌కోసం ఎదురు చూస్తూ బోరు బావి దగ్గర ప్రాణాలు వదిలిన రైతన్నలు ఇవే దృశ్యాలు. తాగునీటికోసం మైళ్ల దూరం నడిచిన రోజులు. కాంగ్రెస్ ఏలుబడిలో ఎవ్వరైనా కాలం చేస్తే స్నానం చేయడానికి పడ్డ కష్టాలు వర్ణనాతీతం.ఏండ్లకు ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ ఈనాడు పాలమూరు ప్రజలను మాయ మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నది. కానీ పాలమూరు ప్రజలు వారు అనుభవించిన కష్టాలను అంత సులువుగా మరచిపోలేరు.

ఒక్కప్పుడు కృష్ణమ్మ పక్కనే ప్రవహిస్తున్న చుక్క నీరు అందలే. నేడు కేసీఆర్ పాలనలో ప్రతి గుంట భూమి తడుస్తుందంటే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విశేషమైన కృషే కారణం. గతంలో పాలమూరు బిడ్డలు ముంబై, హైదరాబాద్‌కు వలసలు వెళ్తే నేడు ఉమ్మడి మహబూబ్ నగర్ సరిహద్దు రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్ర, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రాంతాల నుండి పాలమూరుకు ఉపాధికోసం వస్తున్నారు. పాలమూరు ప్రజల కష్టాలను దగ్గరి నుంచి చూసిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పాలమూరు ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి వడి వడిగా పనులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా ముందుకు పోతున్నారు.

నేడు పాలమూరు పచ్చబడుతుంటే ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రాజెక్టులపై కేసులు వేసి అభివృద్ధికి ఆటంకం సృష్టించిన చరిత్ర వారిది. నేడు అసత్య ప్రచారంతో పాలమూరు ప్రజల ఓట్లు రాబట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కానీ పాలమూరు ప్రజలు మాత్రం కేసీఆర్ వైపే ఉంటారు.

కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైనా తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతున్నది. ధాన్యం దిగుబడిలో రాష్ట్రం ముందున్నదంటే దానిలో పాలమూరు వాటా కూడా ఉన్నది. కేసీఆర్ ఉద్యమ సమయంలో పాలమూరుకు పెద్దపీట వేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు ఆయకట్టు ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు నీరు అందిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు,1200 గ్రామాలకు తాగునీరు అందనున్నది. దీని నీటి నిల్వ సామర్థ్యం 67.67 టీఎంసీలు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు తర్వాతి స్థానం పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు. జూరాల ప్రాజెక్టు వద్ద కృష్ణానది నుంచి 70 టీఎంసీల వరద నీటిని ఎత్తిపోయడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో 7 లక్షల ఎకరాలకు, రంగారెడ్డి జిల్లాలో 2.7 లక్షల ఎకరాలకు, నల్లగొండ జిల్లాలో 0.3 లక్షల ఎకరాలకు సాగునీరు అందనున్నది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కాలువలను చెరువు, కుంటలను నింపి కాకతీయుల నాటి పూర్వ వైభవాన్ని మిషన్ కాకతీయ ద్వారా తీసుకువస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం. ప్రస్తుత ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ భ్రమ పడుతున్నది. దేశాన్ని పాలిస్తున్న బీజేపీ పాలమూరు ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వకుండా మత రాజకీయాలతో నీట్లు రాబట్టుకోవాలని ప్రయత్నిస్తున్నది. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా పాలమూరును అన్ని విధాలుగా అభివృ ద్ధి చేసి, పాలమూరు ప్రజల సంక్షేమానికై కృషి చేస్తున్న బీఆర్ఎస్ వెంటే ప్రజలుంటారు.

మిద్దె సురేశ్
97012 09355

స్కాంగ్రెస్ స్కీంలు నమ్మరు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావాలనే బలమైన ఆకాంక్ష వెనుక ఓ సుదీర్ఘ నేపథ్యం ఉన్నది. ఇది ఒక్క రోజులోనో, ఒక్క సంఘటనతోనో, కొద్దికాలపు వివక్షతోనో ఏర్పడిన భావన కాదు. రాష్ట్రం ఏర్పాటు కోసం చావో రేవో అన్న పద్ధతిలో జనం కొట్లాడటం వెనుక 70 ఏండ్ల దుఃఖం ఉన్నది. కాంగ్రెస్ పాలనలో ఒకదాని తర్వాత ఒకటిగా జరిగిన అన్యాయాలన్నీ, ఒకదానికి ఒకటి తోడై ప్రజలు ఉద్యమించక తప్పని పరిస్థితిని సృష్టించాయి.

అనేక ప్రయత్నాలు విఫలమైన తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో అత్యంత వ్యూహాత్మకంగా, ప్రజాస్వామ్యయుతంగా సాగిన తుదిదశ పోరాటం ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చే వరకు తెలంగాణ నేల నిరంతర ఉద్యమాలతో రగిలిపోయింది. నాటి తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఆంధ్ర కాంగ్రెస్‌పార్టీ చేతుల్లో కీలు బొమ్మలుగా మారి నిధులు, నియామకాలు, ప్రాజెక్టులు, ఫ్యాక్టరీలు, పదవులు, వనరులు..ఇలా అన్నిట్లో అన్యాయం జరిగినా పట్టించుకోలేదు. కేటాయింపులన్నీ ఆంధ్రా ప్రాంతానికి తరలి పోగా. తెలంగాణకు వెనుకబడిన ప్రాంతం అన్న ముద్ర మిగిలింది. అయినా నాటి తెలంగాణ కాంగ్రెస్ నాయకులు నోరెత్తలేదు.

గోదావరి, కృష్ణ నదులు తెలంగాణ నుంచే ఆంధ్రకు వెళ్లాలి. తెలంగాణలో ప్రాజెక్టులు కడితే, నీళ్లను తమకు ఇష్టమున్నట్లు వాడుకోవడం కుదరదని నాటి ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు భావించారు. అందుకే సమైక్య రాష్ట్రంలో తెలంగాణ కోసం ప్రతిపాదించిన ప్రాజెక్టులను మూలకు పడేసి, ఆంధ్ర, రాయలసీమకు ఉపయోగపడే ప్రాజెక్టులు మాత్రమే నిర్మించుకున్నారు. దీని ఫలితంగా గోదావరి,కృష్ణ నదుల నీళ్లను ఆంధ్ర, రాయలసీమకు తరలించుకుపోవడం సులభమైంది. రెండు నదులపై నదీ పరీవాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువ ఉన్నప్పటికీ, సాగుభూమి, వ్యవసాయ దిగుబడులు ఆంధ్రలో ఎక్కువ రావడానికి నీళ్ల తరలింపే ప్రధాన కారణం. అలాంటి తెలంగాణలో మార్పు కోసం పోరాటం తప్పలేదు. అలాంటి సమయంలో తెలంగాణకు జరుగుతున్న సకల అన్యాయాలకూ విరుగుడు స్వరాష్ట్ర సాధనే అని తేల్చి చెప్పిన నాయకుడు కేసీఆర్. తెలంగాణకు నీళ్లు, నియామకాలు, నిధుల విషయంలో న్యాయం జరగాలంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాల్సిందేనని గట్టిగా పిలుపునిచ్చారు.

నేడు ఎన్నికల సమయంలో గగ్గోలు పెడుతున్న కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తున్నది. నాడు తెలంగాణకు నీళ్ల విషయంలో వారు చేసిన అన్యాయం వర్ణించలేం. ఆంధ్ర ప్రాంతంతో కలిస్తే నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని 1956కు ముందే మేధావులు, నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫజల్ అలీ కమిషన్ కూడా ఇదే అనుమానం వ్యక్తం చేసింది. తెలంగాణలో ప్రవహించే నదులపై హక్కులు పోతాయనే భయం తెలంగాణ ప్రజల్లో నెలకొని ఉన్నదని ఫజల్ అలీ కమిషన్ తన నివేదికలో పేర్కొన్నది. అందుకే, హైదరాబాద్ రాష్ట్రంలో తలపెట్టిన నీటిపారుదల ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని కమిషన్ సూచించింది. భారత పార్లమెంటు కూడా దీన్ని ఆమోదించి, హైదరాబాద్ రాష్ట్రం తలపెట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి హామీ ఇచ్చింది. కానీ ఇవేమీ కుటిల కాంగ్రెస్ హయాంలో అమలు కాలేదు.

ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి నదికున్న పరీవాహ ప్రాంతంలో 79 శాతం తెలంగాణలో, 21శాతం ఆంధ్రలో ఉంటే, కృష్ణానది పరీవాహక ప్రాంతం 68.5 శాతం తెలంగాణలో 18.39 శాతం రాయలసీమలో, 13.11 శాతం కోస్తాంధ్ర లో ఉన్నది. ఇదే నిష్పత్తిలో నీటి వాటాలుండి, వాటిని వాడుకునేందుకు ప్రాజెక్టుల నిర్మాణం జరిగి ఉంటే, సాగు, తాగునీటికి ఇబ్బంది ఉండేది కాదు.కానీ నదులు పారేది తెలంగాణలో వాటి ప్రతి ఫలాలు మాత్రం ఆంధ్ర ప్రాంతం వారికి దక్కడంతో తెలంగాణ ఎంతో నష్టపోయి రైతుల ఆత్మహత్యలకు కారణమైంది కాంగ్రెస్ పార్టీ.

కంటికి నీళ్లు కరువురా నా తెలంగాణ పల్లెలో
**కడుపున జిల్లేడు మ